# ఎమ్మెల్సీ ఓటరు నమోదు గడువుపై విస్తృత ప్రచారం నిర్వహించాలి

**- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి - నవంబర్ 6 లోపు నమోదు గడువు**



వీడియో సమావేశంలో పాల్గొన్న కలెక్టర్, అధికారులు

**పెద్దపల్లిరూరల్, అక్టోబర్ 8 (ప్రభన్యూస్):** రాష్ట్రంలో ఖాళీగా ఉన్న టీచర్స్, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ స్థానాలకు ఓటరు నమోదు గడువుపై విస్తృత ప్రచారం నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఓటరు రూపకల్పనపై జిల్లాల కలెక్టర్లకు వీడియో సమావేశం ద్వారా శిక్షణ అందించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష వీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ - నిజామాబాద్- అదిలాబాద్- కరీంనగర్ జిల్లాల ఉపాధ్యాయులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలు, వరంగల్-ఖమ్మం-నల్గొండ జిల్లాలో ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ స్థానం ఖాళీగా ఉందని, వీటి భర్తీ కోసం ఓటరు జాబితా రూపకల్పన నిబంధనల ప్రకారం చేపట్టాలని కలెక్టర్లను సీఈఓ ఆదేశించారు. ఓటరు నిబంధనల ప్రకారం ఎమ్మెల్సీ స్థానాలు, ఓటర్ నమోదుపై ఈనెల 16, 25న వార్త పత్రికలలో నోటీసు జారీ చేయాలని అన్నారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలలో పాల్గొనేందుకు అర్హులైన ఓటర్లు తమ పేర్లను ఓటరు జాబితాలో నవంబర్ 6లోపు నమోదు చేసుకోవాలని అన్నారు. ఉపాధ్యాయులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు సంబంధించి ఓటర్ల జాబితాలను ఎన్నికల ముందు ప్రతిసారి కొత్తగా తయారు చేస్తామని, గతంలో ఓటరు జాబితాలో పేర్లు ఉన్న వ్యక్తులు కూడా తప్పనిసరిగా ఉపాధ్యాయులు ఫారం 19 ప్రకారం, పట్టభద్రులు ఫారం 18 ప్రకారం నూతనంగా దరఖాస్తును నవంబర్ 6 లోపు సమర్పించాల్సి ఉంటుందన్నారు. నవంబర్ 1, 2024 ముందు 6 సంవత్సరాలలో కనీసం మూడు సంవత్సరాల పాటు సెకండరీ స్కూల్ కంటే తక్కువ స్థాయి కాకుండా విద్యా బోధనలో నిమగ్నమై ఉన్న ఉపాధ్యాయులు, నవంబర్ 1,2024 కంటే 3 సంవత్సరాల క్రితం (1 నవంబర్ 2021) నాటికి డిగ్రీ లేదా సమాన స్థాయి విద్య పూర్తి చేసుకున్న పట్టభద్రులు ఓటరుగా నమోదు కావడానికి అర్హులని తెలిపారు. అర్హులైన ఉపాధ్యాయులు, పట్ట భద్రులుతమ దరఖాస్తులను సంబంధిత సర్టిఫికెట్లను జత చేస్తూ ఫారం 19 ప్రకారం తహసిల్దార్ కార్యాలయం, రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం నందు మాన్యువల్ గా లేదా వెబ్ సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా నవంబర్ 6లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఉపాధ్యాయులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు నవంబర్ 23 న డ్రాఫ్ట్ ఓటర్ జాబితా ప్రచురించాలని, డిసెంబర్ 25 లోపు పరిష్కరించాలని, డిసెంబర్ 30న తుది ఓటర్ జాబితా ప్రచురించాల్సి ఉంటుందని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు గడువుపై విస్తృతంగా ప్రచారం కల్పించాలని, జిల్లాలోని డిగ్రీ ప్రొఫెషనల్ కాలేజీల, ప్రభుత్వ ప్రైవేటు విద్యా సంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయులు, అర్హులైన పట్టభద్రులు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకునేలా చూడాలని అన్నారు. అనంతరం ఉపాధ్యాయులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు ఓటరు జాబితా రూపొందించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాలపై శిక్షణ అందించారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు గంగయ్య, హనుమా నాయక్ , తహసిల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



బతుకమ్మ నిమజ్జనంపై సూచనలు చేస్తున్న ఎమ్మెల్యే గంగుల

## బతుకమ్మ నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

**కరీంనగర్ రూరల్, అక్టోబర్ 8 (ప్రభన్యూస్):** బతుకమ్మ నిమజ్జనం చేసే పాయింట్లను మంగళవారం కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమాలాకర్ అధికారులతో కలిసి పరిశీలించి తగు సూచనలు చేశారు. గంగుల కమలాకర్‌తో పాటు నగర మేయర్ యాదగిరి సునీల్ రావు , నగరపాలక సంస్థ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ , మున్సిపల్ అధికారులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## లోటుపాట్లు లేకుండా నిమజ్జన ఏర్పాట్లు

**- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



మధురానగర్‌లో నిమజ్జన ఏర్పాట్లు పరిశీలిస్తున్న మేడిపల్లి సత్యం

**గంగాధర, అక్టోబర్ 8 (ప్రభన్యూస్):** ఆడబిడ్డలు ఎంతో ఆడంబరంగా జరుపుకునే బతుకమ్మ నిమజ్జనోత్సవం వేడుకల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేపట్టాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం గంగాధర మండల కేంద్రంలో అలాగే మధురానగర్ చౌ రస్తాలో బతుకమ్మలు నిమజ్జనం చేసే ఘాట్లను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరిశీలించారు. తెలంగాణ సంస్కృ తి సాంప్రదాయాలకు నిలయమైన పూల పండుగను ఆడబి డ్డలు ఆడంబరంగా జరుపుకుంటారని ఆడబిడ్డలు జరుపుకునే పూల పండుగకు ఏర్పాట్లు చేపట్టడం జరిగిందన్నారు. మార్కెట్ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో జనార్దన్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పురుమల్ల మనోహర్ ,మాజీ జడ్పిటిసి సత్తు కనకయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుబ్బాసి బుచ్చ య్య,మాజీ సర్పంచులు రోమాల రమేష్, రేండ్ల శ్రీనివాస్, వైద భూపతి, వేముల అంజి, పడాల రాజన్న, పెంచాల చందు, సురేష్‌లు పాల్గొన్నారు.

## సరికొత్త ఫీచర్లతో ఎల్ఐసీ పాలసీ

**కరీంనగర్, అక్టోబర్ 8 (ప్రభన్యూస్):** బీమా నియంత్రణ ప్రాధికార సంస్థ ఐఆర్‌డిఏఐ ఆదేశాల అనుసారంగా పాలసీదారులకు మరింత సౌకర్యవంతమైన ఫీచర్లతో సరికొత్త పాలసీలు ప్రారంభించే దిశగా భారతీయ జీవిత బీమా సంస్థ తమ పాలసీలను ఆవిష్కరించింది. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎల్ఐసి డివిజనల్ కార్యాలయంలో సీనియర్ డివిషనల్ మేనేజర్ ఎస్‌వి ప్రసాద్ రావు, రీజినల్ మేనేజర్ బ్యాంక్ అష్యూరెన్స్ రాజీవ్ బిశ్వాస్, రీజినల్ మేనేజర్ లీగల్ శరవనన్‌లతో కలిసి ఎల్ఐసి పాలసీలను ఆవిష్కరించి మాట్లాడారు. భారతదేశంలో బీమా అంటే ఎల్ఐసి, ఎల్ఐసి అంటే రక్షణ అని ప్రజల్లో ఒక నమ్మకం నాటుకు పో యిందని, 68 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో పాలసీదారులకు మరింత మెరుగై న సేవలు సౌకర్యాలు అందించేలా ఎల్ఐసి తమ పాలసీలను సరికొత్త ఫీచర్లతో ప్రా రంభించిందని వీటిని ప్రజలు మరింతగా ఆదరించాలని కోరారు. ఇప్పుడు కేవలం ఒక సంవత్సరం ప్రీమియం కట్టిన తర్వాత కూడా పాలసీని ఎలాంటి నష్టం లేకుండా స రెండర్ చేసుకోవచ్చని ఇది ఎంతో మేలైన ఫీచర్ అని ఆయన తెలిపారు. మార్కెటింగ్ మేనేజర్ ఎంఆర్‌కె శ్రీనివాస్, సేల్స్ మేనేజర్ రాజేష్ ఖన్నా, డివిషనల్ మేనేజర్ నారాయణరావు, రఘు, ప్రోడక్ట్ మేనేజర్ పాండురంగారావు, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## సాగు నీటి సమస్యను పరిష్కరించిన కేంద్ర మంత్రి

**కరీంనగర్ రూరల్, అక్టోబర్ 8 (ప్రభన్యూస్):** కరీంనగర్ రూరల్ మండలంలోని ఎస్సారెస్పీ డి-94 కెనాల్ ఆయకట్టు రైతులకు సాగునీరు అందక ఇబ్బంది పడుతున్న విషయాన్ని స్థానిక రైతులు మంగళవారం కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కలిశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే ఆయన స్పందించి సమస్యను పరిష్కారిస్తానని హామీ ఇచ్చారు. డి-94 కాలువకు సంబంధించిన పూర్తి వివరాలను బండి సంజయ్ తెలుసుకొని, ఆయకట్టు రైతులకు నీ టిని అందించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని బిజెపి శ్రేణులకు సూచించారు. బండి సంజయ్ కుమార్ తన సొంత ఖర్చులతో కాల్వలో పేరుకుపోయిన చెత్తాచెదారం, చెట్లను తొలగించే పనులను బిజెపి నేతలు తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, మాడిశెట్టి సంతోష్ కుమార్, పాదం శివరాజ్, అనుముల మహేందర్ ముందుండి పనులను చేపట్టారు. కొత్తపల్లి మండలం మల్కాపూర్ నుంచి వచ్చే డి -94 కాలువ రేకుర్తి, సీతారాంపూర్, ఆరేపల్లి, తీగలగుట్టపల్లి మీదుగా రూరల్ మండల పరిధిలోని 5వేల ఎకరాల పైచిలుకు ఆయకట్టుకు సాగునీరు అందిస్తుందన్నారు. అనేక ప్రాంతాల నుంచి మురికి నీరు వచ్చి కాలువల్లో చేరి చెత్త చెదారంతో నిండిపోయే పరిస్థితి వచ్చిందని, కాలువల్లో అనేక రకాల పిచ్చి మొక్కలు, చెట్లు పెరిగిపోవడంతో రైతులకుసాగు నీరు అందలేని దుస్థితి ఏర్పడిందని, మురికి నీరు వల్ల కొంతమంది రైతుల పంటలు దెబ్బతింటున్నాయని, మరికొందరికి సాగునీరు అందడం లేదని ఇరిగేషన్ అధికారులకు, కరీంనగర్ నగరపాలక సంస్థల అధికారులకు రైతులు మొరపెట్టుకున్న సమస్యను పరిష్కరించకపోవడంతో ఈ విషయంపై కేంద్రమంత్రి దృష్టికి రైతుల సాగునీటి సమస్యను తీసుకువెళ్లడం జరిగిందని, దీనికి ఆయన సానుకూలంగా స్పందించి స్వంత ఖర్చులతో కాలువను శుభ్రపరిచే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. అన్నదాతల నీటి కష్టాల సమస్య పరిష్కారం కోసం చొరవ చూపిన కేంద్ర హోం సహాయ మంత్రికి స్థానిక రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు , రైతులు పెంటల నారాయణ,మెండే కనకయ్య,పెంటల నాంపెల్లి, యుగంధర్ రెడ్డి, మణిదీప్, తదితరులు పాల్గొన్నారు.



జేసీబీతో కెనాల్‌లో చెత్తను తొలగిస్తున్న దృశ్యం



అన్నదానంలో పాల్గొన్న భక్తులు

## అన్నదానం

**మంథని, అక్టోబర్ 8 (ప్రభన్యూస్):** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్థానిక మంత్రపురి శ్రీమహాలక్ష్మి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో భక్తులకు లోకే కుటుంబ సభ్యులు భారీ ఎత్తున అన్నదానం ఏర్పాటు చేశారు. శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని భక్తులు అధికసంఖ్యలో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించగా వారికి లోకే కుటుంబ సభ్యులు అన్నదానం చేశారు. ఆలయానికి భారీ ఎత్తున తరలివచ్చిన భక్తులకు అన్న ప్ర సాదాల వితరణ చేశారు. ప్రముఖ న్యాయవాది లోకే రాధాకిషన్ రావు, లోకే సుధాకర్ రావు దంపతులు, లోకే మనోహర్ రావు, కుటుంబ సభ్యులు, సేవకులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో పెయింటింగ్ కార్మికుడు మృతి



మృతుడు కొండ్ర సంపత్

**కరీంనగర్, అక్టోబర్ 8 (ప్రభన్యూస్):** కరీంనగర్ మంకమ్మతోటలో పెయింటింగ్ కార్మికుడు బిల్డింగ్ పెయింటింగ్ వర్క్ చేస్తుండగా విద్యుత్ షాక్ తగిలి కొండ్ర సంపత్ (40) అనే వ్యక్తి మంగళవారం మృతి చెందారు. ఒక బిల్డింగ్ జోలె తాడుతో పెయింటింగ్ చేస్తుండగా హైటెన్షన్ కరెంట్ వైర్లు తగిలి ప్రమాదం చోటుచేసుకుంది.స్థానికుల సమాచారం మేరకు ప్రమాద స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## క్రికెట్ క్రీడాకారుడికి ఎస్ఐ అభినందన

**రామగిరి, అక్టోబర్ 8 (ప్రభన్యూస్) :** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఇద్దులాపూర్ గ్రామానికి చెందిన బొత్తసాహిత్ కుమార్ అంతర్జాతీయ స్థాయిలో ఈనెల 25న శ్రీలంకలో జరగనున్న అండర్- 19 క్రికెట్ పోటీలకు ఎంపిక కావడంతో మంగళ వారం సాహిత్ కుమార్ ను రామగిరి ఎస్సై చంద్ర కుమార్ అభినందించారు. పోలీస్ స్టేషన్‌లో క్రీడాకారుడిని అభినందించిన అనంతరం క్రికెట్ కిట్ అందిస్తానని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో మంచి క్రీడాకారులుగా రాణించాలని అభినందించారు.

## అన్నదానాలు.. ప్రత్యేక పూజలు

**కరీంనగర్ కల్చరల్, అక్టోబర్ 8 (ప్రభన్యూస్):** నగరంలోని భగత్‌నగర్ శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గా మాత మంటపం వద్ద మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గం గుల కమలాకర్ మంగళవారం ప్రత్యేక పూజలు చేసి అన్న ప్ర సాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సంతోష్‌నగర్‌లోని శ్రీ దుర్గా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గా మాత మండపం వద్ద ప్రత్యేక పూజలు చేసి అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వేద పండితులు, ఎమ్మెల్యే గంగులను ఆశీర్వదించి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందించారు. అనంతరం ఎమ్మెల్యే గంగుల అన్న ప్రసాదాన్ని భక్తులతో కలిసి స్వీకరించారు.ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే గంగుల వెంట నగర మేయర్ వై సునీల్ రావు, నగర బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల హరిశంకర్, 56వ డివిజన్ కార్పొరేటర్, వంగపల్లి రాజేందర్ రావు, ఆయా మంటపాల నిర్వాహకులు, భక్తులు డివిజన్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**
నమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా 23.10.2024న మ॥03.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

| శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు | తండ్రి/ భర్త లేదా భార్య పేరు | చిరునామా | ఖాతా తెరచిన తేది | చెల్లించవలసిన మొత్తం |
| --- | --- | --- | --- | --- | --- | --- |
| జూబ్లీహిల్స్ | 103942511398 | ఉప్పు మానిక | తండ్రి ఉప్పు శ్రీనివాస్ | 1-23/1, రామకృష్ణాపూర్, రామకృష్ణాపూర్, ఇప్పలపల్లి, ముత్తారంమంథని కరీంనగర్, పెద్దపల్లి, తెలంగాణ - 505184 | 07/05/2024 | 176140.37 |

**వేలం తేది : 23.10.2024న మ॥03.00గం॥లకు**

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.
సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్